Estd. 1930. Reg. N. M. 3152.

# జమీన్ రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి — 19
సంచిక — 43
★
22—10—48
శుక్రవారం

* సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు * నెల్లూరు * విడిప్రతిక 0-2-0 *

# కాశ్మీర్‌కు అమెరికన్ ఆయుధాలు

"అమెరికానుండి కరాచీకి ఓడగుమపైయున్న ఆయుధసామగ్రి సకాలంలో యుద్ధరంగానికి చేరితే కాశ్మీర్ యుద్ధాన్ని పాకిస్థాన్‌ప్రభుత్వం చిటికలో తేల్చివేస్తుంది" అని ఆజాద్ కాశ్మీర్ సైన్యానికి చెందిన ఒకవ్యక్తి మా ప్రతినిధికి ప్రత్యేకంగాయిచ్చిన యింటర్వ్యూలో బయటపెట్టాడు.

అతనింకా యిలాఅన్నాడు- "అమెరికాలోని తన రాయబారి యిస్పహానీద్వారా 4 కోట్ల 20 లక్షల డాలర్ల ఖరీదుచేసే యుద్ధసామగ్రి కొనుగోలుకు పాకిస్థాన్‌ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. వాటిల్లోకి చేరినాయి. టాంకులు, 36 విమానాలు 14 తేదికి కరాచీ చేరాయి.

"హైదరాబాదు రాయకారీమంత్రివర్గంవలె మేము ఢంకాఉగొట్టుకో దలచడంలేదు. పశ్చిమపాకిస్థాన్ లోని అయిదు ముఖ్యనగరాలను పాకిస్థాన్‌ప్రధాని లియాఖతాలీఖాన్ దర్శించడంలో చాలా ప్రాముఖ్యతుంది" అనికూడా అన్నాడు ఆవ్యక్తి.

ఒక మాసంక్రితం ఆజాద్ కాశ్మీర్ సైన్యానికి ఆయుధాలు తక్కువైపోయినందువల్ల చాలా క్లిష్టపరిస్థితులేర్పడ్డాయి. రేషన్ పంచినట్లుగా ఆజాద్ కాశ్మీర్ సైన్యానికి బాంబులు పంచబడ్డవి. ప్రియవేటు సిస్ల్ మిషన్‌తో అమెరికాలోని పాకిస్థాన్‌రాయబారి యిస్పహానీ సమాలోచనంనిమిత్తం కరాచీపిలిపించబడ్డాడు. లియాఖత్అలీఖాన్ అధ్యక్షతక్రింద వున్న పాకిస్థాన్ రక్షణశాఖ అమెరికాలో ప్రయివేట్ ఫరమ్స్‌లో యుద్ధసామగ్రికి ఆర్డరివ్వ యిస్పహానీని ఆదేశించింది. అందువల్లే 4 కోట్ల 20 లక్షల డాలర్ల విలువగల ఆయుధాలకొని కరాచీకి పంపడంగూడా జరిగింది" అనికూడా అతడన్నాడు.

"నేమచెప్పేది అబద్ధమైతే డ్రోర్గుకుపోయిచూడు; విమానాశ్రయం విమానాలతో క్రిక్కిరిసివుండేది. యితర ఆయుధాగారాలు ఆయుధాలతో నిండివుండేది నువ్వే తెలుసుకోగలవు" అనికూడా ఆపెద్దమనిషన్నాడు.

★

"పాకిస్థాన్ భవిష్యత్స్వరూప మెలావుంటుంది-?" అనేదేనేడు పాకిస్థాన్‌లో ఎక్కడచూచినా చర్చనీయాంశమయింది. వీధుల్లో, హోటళ్ళలో, పత్రికల్లో, ఉపన్యాసాల్లో ఎక్కడ విన్నా యీ ప్రశ్నే. 'అల్లా'పేరుతో పాకిస్థాన్ను ఒక మతైక దేశంగా ప్రకటించాలని ప్రజలలో ఒకవర్గ అభిప్రాయం. అయితే పెద్దలకిదార్లు దీనికి సుముఖంగావున్నట్టు కనపించదు. ఇలాచేసినందువల్ల పాకిస్థాన్ జీవితంలో విప్లవకరమైన మార్పు సంభవించగలదని కొందరు పెద్దల అభిప్రాయం. ఒక్క పాకిస్థాన్‌కేగాక, ముస్లింప్రపంచానికే పవిత్రభూమిగా పరిగణింపబడుతున్న పాకిస్థాన్ రక్షణలో, దానిపైపుపోరాడుటలో ప్రతిముస్లిం తన తుదిరక్తబిందువున్నంతవరకు యుద్ధంచెయ్యగలడని చెప్పొచ్చు.

ఈమధ్య పాకిస్థాన్‌ప్రధాని పశ్చిమపాకిస్థాన్ లోని ముఖ్యనగరాలలో పర్యటించడానికి యివ్వబడ్డ ప్రాముఖ్యమివ్వబడింది- ఆయన పర్యటనమంది తిరిగొచ్చినతర్వాత వేలకొలది ముస్లిం నేషనల్‌గార్డ్సు సైన్యంలో చేర్చుకోబడుతున్నారు. ఇండో-పాకిస్థాన్ సరిహద్దులో రక్షణదళాలను పాకిస్థాన్ బలకరంచేసుకొంటున్నట్టు తెలుస్తున్నవి. సైన్యాలను, విమానాలను లాహోరులో కేంద్రి

## మా పాకిస్థాన్ జాబు

★

'జమీన్ రైతు' ప్రత్యేక విలేఖరి

కరిస్తున్నదట గూడా. పాకిస్థాన్ పత్రికలలోగాని, ప్రజలమాటలలోగాని 'యుద్ధం' అనేది సర్వసాధారణ పదమైపోయింది. ఆయుధం పట్టగల ప్రతి పాకిస్థాన్‌పౌరునికి బలవంతంగా ఆయుధాలివ్వబడతవని తెలుస్తున్నది-

★

## ఆచార్య రంగా

జయంతి



పతిత భారతరైతాంగానికి మహోజ్వల చరిత్రను నిర్మించిన మహానాయకుడు ఆచార్య రంగా- అలాటి రైతుబాంధవుని జయంత్యుత్సవాలు జరుపుకోటం రైతాంగ పరమధర్మం—

కాబట్టి ఆంధ్రదేశంలోని రైతులందరు నవంబరు 7 వ రంగాజీజయంతిని జరపాలని కోరుతున్నాము.

—పి. రాజగోపాల్‌నాయుడు.

68 సంవత్సరాల షేక్‌గులామ్‌హుస్సేన్ హిదయతుల్లా మరణంతో సింధు ఒక ప్రఖ్యాత రాజకీయ వేత్తను కోల్పోయింది.

హిదయతుల్లా 1879లో సింధు రాష్ట్రంలోని షికార్‌పూర్‌లో జన్మించాడు. తండ్రి షేక్‌హిదయతుల్లా. 1896లో బొంబాయి యూనివర్శిటీలో స్కూల్‌ఫైనల్ పూర్తిచేసుకొని, కరాచీలోని ప్రిక కాలేజీలోచేరి 1902 లో ఎల్.ఎల్.బి. డిగ్రీపొంది సింధురాష్ట్రంలోని హైదరాబాదులో ప్రాక్టీసు పెట్టాడు. 1921లో బొంబాయి మంత్రివర్గంలోకి తీసుకొనబడి, 1928 వరకు మంత్రిగాపనిచేశాడు. రవుండుటేబిల్ మహాసభలకు హాజరై బొంబాయి రాష్ట్రంనుండి సింధును వేరుచెయ్యాలని వాదించాడు. సింధురాష్ట్రప్రధానిగా పనిచేస్తూ, పాకి

స్థాన్ అవతరణతో సింధుగవర్నరుగా నియమింపబడ్డాయి.

★

సింధూరాష్ట్రానికి హిదయతుల్లా స్థానంలో జస్టిస్ దిన్ మహమ్మద్ నియామకం సింధీయుల్లో అగ్రహాన్ని రేకెత్తించింది, దీన్‌మహమ్మద్ ముందు కాశ్మీర్ సంస్థానానికిచెందినవాడు, తర్వాత గుజరన్వాలాలో స్థిరనివాసమేర్పరచుకొన్నాడు న్యాయవాదవృత్తిలో అతని ప్రతిభావిశేషాలు, లాహోర్ హైకోర్టు న్యాయవాద గద్దెనెక్కించాయి- సరిహద్దు

సంఘంలో సభ్యుడుగా పాకిస్థాన్‌కు అన్యాయం చేసిన అపోహమయింది.

★

ప్రపంచంలో అనన్య ప్రచారంగల అమెరికా పత్రిక 'టైం' క్వాయిదే ఆజాం జిన్నానుగూర్చి యీవిధంగా విమర్శించింది.

"దాని తుదిరాన్ని ఆత్మవిశ్వాసంతో తెల్లించండి. చిన్నపూరచినకను పెద్దవేగతో తం పరేట్టుచేయండి" అనేనినాదాంతో, పాకిస్థాన్ నిర్మాణాందోళన కాలంలో జిన్నాపేరా భవనాలగోడలు ప్రతిధ్వనించాయి"

జిన్నావట్టి విద్వేష ప్రపూరితవ్యక్తని, ఆయన సోదరి ఫాతిమాగూడా అంతేనని ఆపత్రికవిమర్శించింది. జిన్నా కుమార్తెనుగూర్చివిమర్శిస్తూ ఆపత్రిక యీవిధంగా వ్రాసింది" అంతకుముందు ఆతనవే పా:శీనా, కుమార్తె పార్శీని పెండ్లాడిందని ఆమె తండ్రి (జిన్నా) ఆమెనువెలివేశాడు"

—కొరవ 12 పేజీలో.

— తగ్గింపు —

ఆదివారం · 24-10-48 నుండి

మా అభిమానుల సలహామీద

★ నేషనల్ లాడ్జి ★

కోమల విలాస్

కాఫీహోటళ్లలో క్రింది విధముగ ఫలహారముల ధరలు తగ్గించినాము.

| మామూలు రేట్లు | | తగ్గింపు రేట్లు | |
|---|---|---|---|
| 0-2-0 | కాఫీ | కప్పు | 0-1-6 |
| 0-2-0 | టీ | ,, | 0-1-6 |
| 0-4-0 | ఓవల్‌టిన్ | ,, | 0-3-0 |
| 0-2-6 | కోకో | ,, | 0-2-0 |
| 0-1-0 | ఇడ్లి | 1-కి | 0-0-6 |
| 0-0-9 | బోండ | ,, | 0-0-6 |
| 0-4-0 | తీపు | ,, | 0-3-0 |
| 0-3-0 | క్రిష్ | ,, | 0-2-0 |

పౌరులు యథావిధిగ యీ సంస్థల ఆదరించ గోరినాము.

ఇట్లు
నేషనల్ లాడ్జి
కోమల విలాస్

# WANTED

Applications are invited from candidates possessing B. A. or B.Com. qualifications for appointment as Secretary of the Nellore Town Co-operative Stores Ltd., Nellore before 1—11—1948 on a pay of Rs. 100/- in the scale of 100–5–150 with dearness allowance on Government scales. Applicants with Co-operative training are preferred.

The applicants should mention in the application their age and previous experience.

Cash security of Rs. 2,000/- and property security of Rs. 3,000/- are essential.

The selected candidate should be prepared to interview the undersigned at his cost.

**C. Srinivasulu,**
President - The Nellore Town Co-operative Stores Ltd.,
NELLORE.



నరసాపురం డి॥ ము॥ కోర్టులో
S. C. No. 243 of 47
E. P. No. 300 of 48

ఆయితం వెంకటనర్సయ్య .... వాది.
AND
ఆయితం సాంబమూర్తి .... ప్రతివాది.

[illegible] 8-11-48 తేదీ [illegible] 11 గంటలు [illegible]

(1) [illegible] R.S.No. 615/6 ఈ 1-60 [illegible]
(2) [illegible] 615/3 ఈ 1-82 [illegible]
[illegible] ఈ 3-42 [illegible]

[illegible] రు 50/- [illegible]

పోలిశెట్టి వెంకన్న,
వాదిగారి అడ్వకేట్.



## —ప్రకటన—

నెల్లూరు ట్రంకురోడ్డు
[illegible] 2-6-48 [illegible] 15-10-48 [illegible]

ఉచ్చి లక్ష్మీరాఘవయ్య,
[illegible]



## బలమైన ట్రంకు పెట్టెలు

[illegible]

శ్రీ వెంకటేశ్వర మద్రాసుస్టీల్ ట్రంకు & జనరల్ ట్రేడింగ్ కంపెనీ,
ట్రంకురోడ్డు — నెల్లూరు





అబ్
తాగిచూడూ
టేష్టుచెప్పు
కమ్మనికాఫీ!
★
శుచిమే
రుచీమే–దేఖో
భోజనంమజా !!
నెహ్రూలాడ్జి
సంతపేట నెల్లూరు



## వసంత ★ ★ ★
## ★ ప్రింటింగ్ ప్రెస్

శ్రీరంగరాజపురంరోడ్డు
[illegible] – నెల్లూరు

అన్నిరకాల
అచ్చుపనులు
అందంగాచేసి
అదునుకు
అందించేవారు



## గడియారాల రిపేర్లు

మీ గడియారం యేది చెడిపోయినా మాకు పంపుడు. [illegible] — మిమ్ములను తృప్తి పరచేవారు—

జయ్‌హింద్
వాచ్ రిపేరింగ్‌వర్కు్స
సంతపేట — నెల్లూరు



## సమీరగజ కేసరి

[illegible] 15- [illegible] 30 [illegible] 7-8-0 [illegible] M. R. [illegible] P. T. [illegible]
L. [illegible]


# ★ ఏది నిజమైన ప్రేమ? ★

క్రిందటి మాసమునందు 'వివర్గోగము' అను శీర్షికపై పదివ్యాసములను ఆంధ్రపత్రికయందు ప్రచురించితిని. ఆవిషయము పూర్తిగా యార్థికశాస్త్రము నందొక్క- ముఖ్యమగు పరికరము. ఈపర 'స్త్రీలు' అను విషయముగురించి దీర్ఘముగా విచారించుచు, సాంఘికశాస్త్రమునందు మరొకపరికరమును రచింప ప్రయత్నము చేయుచుంటిని. ఆరు వ్యాసములుగా విస్తృతమీ కరపత్రము ప్రకటింపబడును. ఒకటి స్త్రీలు – వివాహము – పునర్వివాహము. రెండు స్త్రీలు–బాలికలు–గృహకృత్యములు. మూడు స్త్రీల ప్రాథమికవిద్య. యౌవనవిద్య, నాల్గు సాంఘికస్వాతంత్ర్యము, ఐదు స్త్రీలు–రాజకీయస్వాతంత్ర్యము, ఆరు స్త్రీలు–వారిబాధ్యతలు అను యీ విషయముల గూర్చియే విస్తృతము చర్చింపసాధ్యమగును.

జాతీయ గమ్యస్థానమెరుంగని పెడసరపు వాదనలు దిగగోరి, ప్రత్యేకముగా, శాస్త్రపుటాధారములపైననే యాధారపడి తర్కింపబూను శాస్త్రులు, పండితులుగాని, పూర్వాచారబద్ధులై, పురుషుల ప్రత్యేక స్వాతంత్ర్యములకులబెట్టి, ప్రపంచమున పురుషుల యాజమాన్యము స్థిరస్థాయిగానుంచ నభిలషించు పెద్దలుగాని, యేమాత్రము సంతృప్తికరముగాచేయ విద్యల ప్రయత్నింపను.

[illegible]

## ఆచార్య రంగ

ఈవ్యాసం 1925 సంవత్సరము రంగా గారిచే వ్రాయబడ్డ ఒక కరపత్రమందలి పరికరము. పై వ్యాసమునుబట్టి రంగాగారు 1925 లోనే ఎటుల విప్లవతత్వ ప్రబోధమునకు పూనుకొనిరో స్పష్టమవుతుంది.

—సంపాదకుడు.

ప్రేమ హితులమధ్యగల తత్వస్నేహము, తల్లిబిడ్డల మధ్య, తండ్రి సుతులమధ్య, గురు శిష్యులమధ్య నాయకుల ప్రజలమధ్య, మంత్రుల పార్టీమధ్యగల పరస్పర వాత్సల్యతాయిష్ట. మనుజులకు సహజగుణమగు 'ప్రేమించుశక్తి' నుండి వచ్చుచున్నదే. తల్లి [illegible]

[illegible]

కొరవ 12 వ పేజీలో—

(5 వ పేజీ కొరవ)

[illegible]

(సశేషం)

